# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 | - సంచిక 180 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | మంగళవారం 12- 11 - 2024 | వెల-2


**విశాఖలో పోలీసుల స్పెషల్ డ్రైవ్.. 80 బైక్ సైలెన్సర్ల ధ్వంసం**





## బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఈ నెల 16 నుంచి ప్రారంభం

ఒక్కో సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు శిక్షణ

రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి.. అదనంగా 520 మంది ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కూడా శిక్షణ

నెలకు రూ.1500ల స్టయిఫండ్..మెటీరియల్ లో అదనంగా మరో రూ.వెయ్యి

ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ ఉచిత కోచింగ్

ఈ నెల 18న రాష్ట్ర పండగగా కనకదాస జయంతి


బడ్జెట్ భేష్ : మంత్రి సవిత

2లో

అమరావతి చీఫ్ బ్యూరో నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్



## రిషికొండ ఫైల్స్ మిస్సింగ్.. తలలు పట్టుకుంటున్న అధికారులు



రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించిన ఫైళ్లు ఒక్కొక్కటిగా మాయమవ్వడం కలకలం రేపుతోంది. ప్యాలెస్ నిర్మాణానికి అనుమతి ఫైళ్లు, అలాగే మరికొన్ని ముఖ్యమైన పేపర్లు దొరకడం లేదు.

విశాఖపట్నం చీఫ్ బ్యూరో నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్

విశాఖపట్నంలో రుషికొండ విధ్వంసం గతంలో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. కొండపై నిర్మించిన ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించిన ఫైళ్లు ఒక్కొక్కటిగా మాయమవ్వడం కలకలం రేపుతోంది. ప్యాలెస్ నిర్మాణానికి పర్మిషన్ ఫైళ్లు, అలాగే మరికొన్ని ముఖ్యమైన పేపర్లు దొరకడం లేదు. అంతేకాదు కొండపై గతంలో రిసార్టును కూల్చేందుకు తీసుకున్న అనుమతుల ఫైళ్లు కూడా గల్లంతయ్యాయి. ఆ రిసార్టులో 80 గదులు ఉండేవి. అలాగే ఓ ఫంక్షన్ హాల్, బార్ అండ్ రెస్టారెంట్ ఉండేవి. వీటిలో ఉండాల్సిన దాదాపు రూ.50 కోట్లు విలువైన ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర సామాగ్రి ఏమైందో తెలియడం లేదు. దీంతో ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ప్యాలెస్ నిర్మాణంలో భాగంగా రిసార్టును కూలగొట్టినప్పుడు అప్పటి అధికారులు ఈ సామాగ్రిని ఏం చేశారో అని చెప్పే ఫైల్ ఒక్కటి కూడా లేదు. ఈ ఫర్నిచర్ వివరాలు ఉన్న ఓ ప్రత్యేక ఫైల్ ఏపీటీడీసీ వద్ద ఉండేది. కానీ ఇప్పుడు అది కనిపించడం లేదు. ప్రభుత్వం మారిపోవడంతో ఆ ఫైల్ మాయమైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి రూల్స్ ప్రకారం.. రిసార్ట్‌ను తొలగించేటప్పుడు అందులో సామాగ్రిని ఇతర రిసార్ట్‌లకు పంపించడం లేదా వాటికి తగిన ధరను నిర్ణయించడం, టెండర్ ద్వారా బయటి మార్కెట్‌లో విక్రయించడం లాంటి పనులు చేయాల్సి ఉంటుంది.

-మిగతా2లో

# ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు
# వైసీపీ ఎమ్మెల్యేలు దూరం

అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన పయ్యావుల కేశవ్

వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న అచ్చెన్నాయుడు

మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న కొల్లు రవీంద్ర

వివరాలు 2లో





## పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం

చంద్రబాబు అధ్యక్షతన విజన్-2047 టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ ప్రణాళిక

అవకాశాల కల్పనతో సంపద సృష్టి జరుగుతుందన్న చంద్రబాబు

విజన్-2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ

రానున్న రోజుల్లో 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు అమలు చేసి ఫలితాలు సాధిస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అవకాశాల కల్పనతో సంపద సృష్టి సాధ్యం అవుతుందని... తద్వారా వచ్చిన సంపదను పేద వర్గాలకు పంచి ప్రజల జీవన ప్రమాణాలు పెంచవచ్చని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.5 శాతం వృద్ధి రేటు సాధించామని...నేడు 15 శాతం వృద్ధి రేటు సాధిస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. దీనికి అసవరమైన ప్రణాళికలు, పాలసీలను ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం తెలిపారు.

-మిగతా2లో

## రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీకి వెళ్లనున్న కేటీఆర్

రేపు కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలవనున్న కేటీఆర్

అమృత్ టెండర్లలో సీఎం దుర్వినియోగానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేయనున్న కేటీఆర్

బావమరిదికి లాభం చేకూర్చేలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపణ

2లో

తెలంగాణ చీఫ్ బ్యూరో నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్



## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై బడ్జెట్ ప్రసంగంలో మంత్రి

మహిళా శిశు సంక్షేమానికి 4 వేల కోట్ల నిధుల కేటాయించిన ప్రభుత్వం

తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామన్న మంత్రి

పేదరికంతో రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దని వ్యాఖ్య

దీపం పథకంతో ఏటా మూడు సిలిండర్లు.. 5 లక్షల మందికి లబ్ధి

2లో



మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగించారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్ లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు.

## గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ: మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందన్న నారా లోకేశ్

ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ

రూ.6,500 కోట్లు బకాయిలు పెట్టారని వెల్లడి

ఏపీని విద్యారంగంలో ఐదేళ్లలో నెంబర్ వన్ చేస్తామని స్పష్టీకరణ

2లో

గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు.



# బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్

బీసీ స్టడీళ్ల సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలనినిర్ణయించామన్నారు. ఈ నెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభచనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్ల ను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్ లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పునసీట్లుకేటాయించామన్నారు. వారితో పాటు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 520సీట్లుఅదనంగాకేటాయించామన్నారు. 2 నెలల పాటు ఇవ్వనున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో నెలకు 1500 రూపాయి చొప్పున స్టయి ఫండ్అందజేయనున్నామన్నారు. మెటీరియల్ కోసం అదనంగా మరో రూ.1000లు ఇవ్వనున్నామన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులతో ఆయా సబ్జెక్టులపై బోధన అందించనున్నామన్నారు.

**ఆఫ్ లైన్లోనూ కోచింగ్..**

ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆసక్తి చూపిన వారందరికీశిక్షణివ్వనున్నామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేశామన్నారు. ఈ యాప్ లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతో ఈ యాప్ లో పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. బీఈడీ అర్హతతో పాటు టెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకిష్టమైన సమయాల్లో యాప్ ను ఓపెన్ చేసుకుని క్లాసులు వినే అవకాశం

ఆన్ లైన్ కోచింగ్ తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్...ఆన్ లైన్...ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్ర పండగగా కనకదాస జయంతి.**

ఈ నెల 18న గురు కనకదాస జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన కీర్తనలు, సాహిత్యంతో సమాజ అసమానతలపై గొంతెత్తిన సాహిత్యకారుడు, సంఘ సంస్కర్త గురు కనకదాస అని అన్నారు. కర్నాటకలో జన్మించిన కనకదాస.రాయలసీమలోనూ కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిని అన్నారు. ఇటువంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, పంచాయతీ స్థాయిల్లోనూ కనకదాస జయంతి నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అనంతపురంలో నిర్వహించనున్నామని తెలిపారు. బీసీలను, వారి సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ... వారి ఉన్నతి కోసం సీఎం చంద్రబాబునాయుడు ఎంతోప్రాధాన్యతమిస్తున్నారన్నారు. ఇటీవలే వాల్మీకి జయంతిని, విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండగలుజరుపుకున్నామన్నారు. ఇపుడు గురు కనకదాస జయంతిని కూడా రాష్ట్ర పండుగగాజరుపుకోబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, కమిషనర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

**బడ్జెట్ భేష్... : మంత్రి సవితలి**

సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన భేషుగ్గా ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస.సవిత కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతూనే, బడ్జెట్లో సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రూ.2.94 లక్షల కోట్ల బడ్జెట్ లో రూ.73,720 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కేటాయించారన్నారు. అందులో బీసీ సంక్షేమానికి రూ.39 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యమిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాల అమలుకు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల పథకానికి, నిరుద్యోగ వేద పండితులకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతిని సంభావనరూపంలో ఇవ్వడానికినిర్ణయించారన్నారు. మిగిలిన పథకాలను త్వరలో అమలు చేయనున్నారని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమానికి చరిత్రలో ఎన్నడూ లేనంతగా నిధులు కేటాయించడంపై బీసీ సంఘాల నుంచి విశేష స్పందన వస్తోందని మంత్రి సవిత తెలిపారు.


# పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047పై సచివాలయంలో పారిశ్రామిక వేత్తలతో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖరన్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ జీ.ఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్, టీవీఎస్ కంపెనీ చైర్మన్ వేణు శ్రీనివాసన్, అపోలో ప్రతినిధి ప్రీతారెడ్డి, పిరమాల్ గ్రూప్ చైర్మన్ అజయ్ పిరమాల్, రెడ్డీ ల్యాబరేటరీస్ చైర్మన్ సతీష్ రెడ్డితో పాటు పలు ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విజన్-2047 లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై పారిశ్రామిక దిగ్గజాలతో ముఖ్యమంత్రి మేధోమథనం చేశారు. చంద్రబాబు అధ్యక్షతన విజన్-2047పై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ తొలి సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ గా సీఎం చంద్రబాబు, కో ఛైర్మన్ గా టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ఉన్నారు. సచివాలయంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, సీఐఐ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు హాజరయ్యారు. విజన్-2047పై ప్రభుత్వ ఆలోచనలు, పాలసీలను చంద్రబాబు వారితో పంచుకున్నారు. వివిధ రంగాల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఉత్తమ పాలసీలపై తన ఆలోచనలు, అనుభవాలు చెప్పారు.

"ఇప్పుడు టెక్నాలజీ మరింత అడ్వాన్స్ గా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. యువతకు అవకాశాలు కల్పిస్తే తిరుగులేని ఫలితాలు వస్తాయి. ఏపీలో సహజ వనరులు, మానవ వనరులు, మౌళిక సదుపాయాలు, హైవేలు, ఎయిర్ పోర్టులు ఉన్నాయి. కొత్త ఆవిష్కరణలకు, కొత్త ఆలోచనలకు మేం వేదికగా ఉండాలి అనుకుంటున్నాం. నాడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాం... ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి



మాట్లాడుతున్నాం" అని సీఎం అన్నారు.

నాడు ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలనే లక్ష్యంతో పని చేశామని... నేడు ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవసరమైన భూములు, నీళ్లు, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని... వీటికి తోడు బెస్ట్ పాలసీలు కూడా ప్రకటించామని సీఎం తెలిపారు. వీటి ద్వారా పారిశ్రామిక రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

## మహానంది పుణ్యక్షేత్రం వైభవంగా ప్రదోషకాల జలహారతులు



**మహానంది నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో పరమ పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా ప్రదోషకాలంలో వైభవంగా జలహారతి పూజలు నిర్వహించారు.క్షేత్రంలోని నందితీర్థం(రుద్రగుండం)లో ఆలయ ఈవో.ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు శాస్త్రోక్తంగా జలహారతులు నిర్వహించారు.ముందుగా గంగాదేవికి షోడశోపచార పూజ చేసి గంగా అమ్మవారికి సారె సమర్పించారు.అనంతరం జల హారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జలహారతులు వీక్షించి పునీతులయ్యారు.స్వామికి ప్రీతిగా చిన్నారులు భరతనాట్యం చేశారు.చిన్నారులను దేవస్థానం అధికారులు అభినందించారు.

## ఘనంగా బ్రహ్మర్షి పితామహ పత్రీజీ 77వ జన్మదినం వేడుకలు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో....** ఘనంగా బ్రహ్మర్షి పితామహ్ పత్రీజీ 77 వ జన్మదిన ఘనంగా నిర్వహించారు .గురు మహరాజ్ సదానంద యోగి ఆశ్రమం వారు ఏ .ఎన్ . బైజు బాబు మాట్లాడుతూ పత్రీజీ ధ్యానం పిరమిడ్ ప్రపంచ దేశాలలో వ్యాప్తి చేసినారు అనేకమంది జ్ఞానమార్గంలో నడిపించారు అనేక మందిని ఆత్మజ్ఞానులుగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన జన్మదినం సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్ యందు పేదవాళ్లకు మరియు రైల్వే స్టేషన్ యందు అనాధ పిల్లలకు మరియు రోగులకు అన్నదాన ప్రసాదము ఇచ్చారు .



## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**ఆళ్లగడ్డ, నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసామని రాష్ట్ర టైక్వాండో జనరల్ సెక్రెటరీ ఎల్.టి చంద్రమౌళి తెలిపారు. పట్టణంలోని మౌళి టైక్వాండో అకాడమీ నందు సబ్ జూనియర్ టైక్వాండో సెలక్షన్స్ జరిగాయి. కర్నూలు, నంద్యాల, ఆళ్లగడ్డ కు సంబంధించిన టైక్వాండో క్రీడాకారులు సుమారు 100 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. సెలక్షన్స్ నిర్వహించి ఇందులో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఈనెల 15 నుండి 17వ తేదీలలో ప్రకాశం జిల్లా కందుకూరు లో జరగబోవు 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టైక్వాండో పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని చంద్రమౌళి వివరించారు. నంద్యాల కు చెందిన జాతీయ క్రీడాకారుడు



ఎస్ ఫర్వతుల్లా, జాతీయ క్రీడాకారిణి ఎల్. టి భువనేశ్వరి, కర్నూలుకు చెందిన కోచ్ ఇబ్రహీం కర్నూలు బషీర్, నాయక్ తదితర కోచ్ లు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో మైనారిటీ లకు 4376 కోట్ల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు

### -ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్** గత ప్రభుత్వాలు మైనార్టీలకు ఓటు బ్యాంకుగా చూసి వాడుకోవడం తప్ప. వారి అభివృద్ధికి నిధులు కేటాయించి ఖర్చు చేసిన పాపాన పోలేదు. అందుకే రాష్ట్రంలో గత ఎన్నికల్లో మైనార్టీలందరూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి నమ్మి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని నియోజకవర్గంలో భారీ ఎత్తున మైనార్టీలు ఓట్లు వేసి గెలిపించారు.ఆ నమ్మకానికి తగినట్లుగానే నూతన ప్రభుత్వం బడ్జెట్లో మైనార్టీలకు 4376 కోట్లు నిధులు కేటాయించడం జరిగింది.గతంలో మైనార్టీలకు ఉన్న పథకాలు అన్నింటిని తిరిగి పునర్ధరించి నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లతో చర్చించి మైనారిటీ ల అభివృద్ధి కి ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది.



## భక్తులతో కిటకిటలాడిన మహానంది పుణ్యక్షేత్రం

### అధిక సంఖ్యలో సామూహిక అభిషేకాలు,కేదారేశ్వర నోములు నిర్వహించుకున్న భక్తులు

**మహానంది నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** శివుడికి ప్రీతికరమైన కార్తీకమాస సోమవారం సందర్భంగా మహానంది పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు.తెల్లవారుజామున 3.30 గంటలు నుంచే శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు పండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి,స్వామివార్లను దర్శించుకొని అభిషేకార్చన పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించారు.అధిక సంఖ్యలో భక్తులు సామూహిక అభిషేకములు,కేదారేశ్వర నోములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి,ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## రుషికొండ ఫైల్స్ మిస్సింగ్.. తలలు పట్టుకుంటున్న అధికారులు

కానీ రుషికొండ విషయంలో టూరిజం అధికారులు ఈ రూల్స్ పాటించలేదు.

ఇక రుషికొండపై మాజీ సీఎం జగన్ ఏకంగా రూ.500 కోట్ల ప్రజాధనంలో ప్యాలెస్ నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో తెలియక కూటమి నేతలు తలలు పట్టుకుంటున్నారు. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి కీలకంగా వ్యవహరించిన మల్‌రెడ్డి 2019లో డిప్యుటేషన్‌పై తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. అప్పట్లో ప్రభుత్వం ప్రత్యేక జీవోను జారీ చేసి ఆయన్ని రప్పించింది. అయితే ఏపీటీడీసీ అధికారులు మాత్రం టూరిజం సెక్రటరీ పర్మిషన్ లేకుండానే, జీవో ఇవ్వకుండానే ఆయన్ని రిలీవ్ చేశారు.

రుషికొండ ప్యాలెస్ నిర్మాణంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణ కూడా కీలక పాత్ర పోషించారు. ఇరిగేషన్ నుంచి ఆయన డిప్యుటేషన్‌పై ఏపీటీడీసీకి వచ్చారు. ప్యాలెస్ నిర్మాణాన్ని దగ్గరుండి కూడా చూసుకున్నారు. కార్పొరేషన్ అధికారులు ఆయన్ని విశాఖ డివిజనల్ మేనేజర్ పోస్టులో కూర్చోబెట్టడంతో పాటు టూరిజం శాఖ రీజినల్ డైరక్టర్‌గా కూడా బాధ్యతలు అప్పజెప్పారు. రుషికొండకు సంబంధించిన ఫైళ్లు మొత్తం కూడా డీవీఎం చేతుల్లోనే ఉంటాయి. జగన్ ప్రభుత్వంలో వ్యవహారం నడిపించిన రమణకు కీలకమైన పోస్టు ఇవ్వడంపై సంస్థ ఉద్యోగులు విమర్శలు చేస్తున్నారు. రుషికొండకు సంబంధించి కూటమి ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో ఈ నిర్ణయంతో తేలిపోయిందనే ఆరోపణలు వస్తున్నాయి.

## ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు... వైసీపీ ఎమ్మెల్యేలు దూరం

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. అంతకుముందు, ఏపీ బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. శాసనసభలో మంత్రి పయ్యావుల కేశవ్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. దాదాపు రూ.2.9 లక్షల కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు.

బడ్జెట్ అనంతరం అసెంబ్లీ వ్యవహారాల కమిటీ సమావేశం కానుంది. అసెంబ్లీని ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించనున్నారు. బడ్జెట్ సమావేశాలను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. శాసన మండలిలో బడ్జెట్‌ను కొల్లు రవీంద్ర, వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి నారాయణ ప్రవేశపెడతారు.

## రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసేందుకు ఢిల్లీకి వెళ్లనున్న కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీకి వెళ్లనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్రానికి ఫిర్యాదు చేయనున్నారు. ఆయన కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలవనున్నారు. అమృత్ టెండర్ల విషయంలో సీఎం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేయనున్నారు.

అమృత్ పథకం టెండర్లలో ముఖ్యమంత్రి తన బావమరిది సృజన్ రెడ్డికి లాభం చేకూర్చేలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే కేంద్రమంత్రికి ఈ విషయమై లేఖ రాశారు. ఇప్పుడు నేరుగా కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. ఢిల్లీ వెళ్లనున్న కేటీఆర్ రెండు రోజుల పాటు అక్కడే ఉంటారు.

## గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ: మంత్రి నారా లోకేశ్

ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు రూ.6,500 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గారని నారా లోకేశ్ పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కేజీ టు పీజీ విద్యా విధానంతో ఏపీ విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని అన్నారు. ఐదేళ్లలో ఏపీ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని వివరించారు.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై బడ్జెట్ ప్రసంగంలో మంత్రి

పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం%-%2 పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఈ పథకం కింద ఇప్పటికే 5 లక్షల మంది గృహిణులు లబ్ది పొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలి బ్రహ్మానంద చారి

బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జేఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణం శివారులో ఉన్న రవ్వల కొండలో నరసింహా స్వామి దేవాలయం నెలకొల్పి ప్రజల్లో భక్తి భావన అభివృద్ధికి కృషి చేస్తున్న పావన నరసింహామూర్తి అభినందన సభ మరియు భక్తి భావనపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ముందుగా పావన నరసింహామూర్తిని ఘనంగా సన్మానించిన బ్రహ్మానంద చారి సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ పావన నరసింహామూర్తి ప్రజల్లో భక్తి భావన పెంచడానికి చేస్తున్న కృషి అమూల్యమని ప్రతి ఒక్కరు కూడా భక్తి భావన కలిగి ఉండాలని తమ విలువైన సమయంలో ఒక గంట అయినా తమ ఇస్తే దైవానికి కేటాయించాలని బ్రహ్మానంద చారి కోరారు సన్మాన గ్రహీత పావన నరసింహామూర్తి మాట్లాడుతూ తమ ఇష్ట దైవం నరసింహ స్వామిని భక్తుల సౌకర్యం కోసమే దాతల సహకారంతో రవ్వలకొండలో నరసింహస్వామి దేవాలయం నిర్మించాలని భక్తితో ఏదైనా సాధించవచ్చు అని సన్మానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నంది పైపుల రామచంద్ర రెడ్డి వెంకటరమణారెడ్డి వెంకట సుబ్బారెడ్డి మహా సిమెంట్ దస్తగిరి పలుకూరు భక్త బృందం అధ్యక్షుడు కేఈ వెంకటసుబ్బయ్య గౌడు ఆంజనేయ స్వామి మాలాదారులు వివిధ భక్తులు పాల్గొనడం జరిగినది



# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం.



**బేతంచెర్ల నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్** విద్యకు విశిష్టమైన సేవలను అందించి, దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి అన్నారు. గోర్లగుట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించకొని, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు శివ కుమార స్వామిని గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు మాదన్న మరియు మద్దయ్యలు శాలువాతో గౌరవ కృతజ్ఞతా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ నవంబర్ 11న పుట్టి, స్వతంత్ర భారత దేశానికి 11 సంవత్సరాలు విద్యాశాఖా మంత్రిగా పనిచేసి, అందరికి ఉచిత విద్యతో పాటు వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య మరియు వృత్తిపరమైన శిక్షణ, విశ్వ విద్యాలయాలు, సంగీత అకడమీల స్థాపన మొదలగు అనేక విద్యా సంస్కరణలను ప్రవేశపెట్టిన గుణాత్మక విద్యా మార్గదర్శి అబుల్ కలామ్ అని, ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫర్హాత్ జహాన్, నసీం, వరలక్ష్మి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే పనిచేస్తాం

## వీఆర్వో కళ్యాణపై ఫిర్యాదు




**ఆదోని ప్రతినిధి నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** డబ్బులు ఇస్తేనే ఏ పనైనా చేస్తామని వీఆర్వో కళ్యాణిపై పద్మనాభ సింగ్ సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన వీఆర్వో కళ్యాణి పై రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పొలానికి సంబంధించి కోర్టు పరిధిలో ఉన్న కూడా ఆమె పట్టించుకోకుండా డబ్బులు ఇస్తే ఏ పనైనా చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తాను కోర్టులో సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తనకు గాని తన తమ్ముడు భార్య పైన గాని ఎవరికి కూడా ఎక్కించకుండా కోర్ట్ ఆదేశాలు ఎవరికి వస్తే వారికే ఇవ్వమని ఎన్నిసార్లు చెప్పినా అవేం పట్టించుకోకుండా ఆమె ఈరోజు తనకు అన్యాయం చేసిందని బాధితుడు వాపోయాడు. ఇలాంటి అధికారులు ఉండడం వల్ల తమలాంటి నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొనడం జరిగింది.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ తాతయ్య స్వామి ఆలయం



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని వకులా నది తీరంలో వెలసిన శ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య స్వామి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్యాపిలి శ్రీధర్, అర్చకులు క్రిష్టిపాటి వేదవ్యాస శర్మ ల ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్తిక మాసం రెండవ సోమవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోని ఈశ్వరునికి అభిషేక పూజలు నిర్వహించి మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో ఈ ఆలయంలో విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ఆలయ ధర్మకర్త శ్రీధర్ తెలిపారు. కార్తిక మూడో సోమవారం నాలుగో సోమవారం కూడా భక్తుల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి ఏకాదశి రోజున కూడా విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీధర్ వివరించారు. అలాగే ఌఌఌఌఌఌఌఌ-ంపట్టణంలోని వక్కు లా నది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రంలో కార్తిక రెండవ సోమవారం సందర్భముగా భక్తులతో కిటకిటలాడింది భక్తులు వక్కులా నదిలో స్నానాలు చేసి కాశీశ్వరుని దర్శించుకుని స్వామివారికి కాయ కర్పూరం మొక్కుబడులు చెల్లించుకున్నారు ,ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు పూజలు చేసి తీర్థ ప్రసాదాల అందజేశారు .

# కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన కాలనీవాసులు



**పల్లె వెలుగు న్యూస్ బ్యూరో** కల్లూరు మండలం పందిపాడు ఇందిరమ్మ కాలనీ దాదాపుగా పది సంవత్సరాల నుంచి నివసిస్తున్నారు. కానీ ఇప్పటివరకు కనీస మౌలిక వస్తువులు లేవని రోడ్లు కాల్వలో త్రాగడానికి నీళ్లు లేవని దాదాపుగా 2010 సంవత్సరంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మాకు ప్లాట్లు ఇచ్చారని ఇప్పటివరకు కాలనీ అభివృద్ధికి నోచుకోలేదని వర్షం పడితే రోడ్లన్నీ నడవడానికి వీలు లేకుండా బుదద అవుతుందని త్రాగడానికి నీళ్ల కోసం మూడు కిలోమీటర్ల వెళ్లవలసి వస్తుందని మాకు త్వరగా నీళ్లు రోడ్లు శాంక్షన్ చేయాల్సిందని కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామములోని కాలనీవాసులు జి.బాలయ్య, లక్ష్మన్న గౌడ్, బి.శ్రీదేవి, అన్వర్ భాష , బి.నాగేశ్వరయ్య తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**

**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.**

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు**

**ఆదోని, నవంబర్ 11.పల్లె వెలుగు న్యూస్** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.

**మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :-**

1. ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామానికి చెందిన కురువ బసప్ప సంబంధించి చిన్నమర్రి వీడు గ్రామం నందు సర్వేనెంబర్ 286 ఎల్ పి నెంబర్ 1898 కొంత భూమి ఉండగా ఆన్లైన్ నందు వేరే వారి పేరు నమోదైనది దయతో విచారణ చేసి ఆన్లైన్ నందు నా యొక్క పేరును నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.
2. గోనెగండ్ల మండలం బి అగ్రహారం గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ సంబంధించిన స్మశాన వాటికకు దారి ఇవ్వడం లేదు దయతో విచారణ చేసి స్మశాన వాటికకు దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అర్జీ సమర్పించుకున్నారు.
3. ఆదోని మండలంలో 46 గ్రామాలు 70 దివ్యాంగులకు సంబంధించిన సంఘాలు ఉన్నాయి. ప్రతి నెల మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తూ ఉంటాం. ప్రస్తుతం దివ్యాంగుల కొరకు ఐదు సెంట్ల ప్రభుత్వ భూమిని కేటాయించాలని విజేత మండల వికలాంగుల సమైక్య వారు అర్జీ సమర్పించుకున్నారు.
4. పోటీ పరీక్షలకు చదువుకోవడానికి పట్టణంలో ఉన్న గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటుండగా ప్రస్తుతం



గ్రంథాలయం పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత, దుర్వాసన ఎక్కువగా ఉండటం వలన పాఠకులకు ఇబ్బందికరంగా ఉన్నది. దయతో యెక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాఠకులు సబ్ కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డి.ఎల్.డి.పి.వో, నూర్జహాన్, డి ఎల్ డి ఓ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజూ పక్కాగా చేపట్టాలి



**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆరోగ్య శాఖ విభాగం అధికారులను ఆదేశించారు. గతవారం పి.జి.ఆర్.ఎస్. లో వచ్చిన వినతుల పరిష్కారం, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా నిర్వహించాలని అన్నారు. అన్ని వీధుల్లోకి వాహనాలు నిర్దిష్ట సమయంలో వెళ్లేలా, వాహనంతో పాటు శానిటరీ సెక్రటరీ వెళ్లేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనాలు మరమ్మతులు గురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఉదయం ముందుగా జి.వి.పి. (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) శుభ్రం చేయాలని అన్నారు. ఎక్కడైనా చెత్త సేకరణ జరగలేదని ఫిర్యాదులు అందితే ఆ ప్రాంతంలో సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పన్నుల వసూళ్లు ఆలస్యం చేస్తున్నారని, సకాలంలో వసూలు చేయాలని అన్నారు. ప్రతి సోమవారం ప్రజల నుండి వచ్చిన వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని డైవైడర్ల లో మొక్కలు పెట్టి పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాలని హార్టికల్చర్ ఆఫీసర్



ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, రవి, సెక్రటరీ రాధిక, డిసిపి మాహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి







**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, .పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇస్తూ నాణ్యతతో గడువులోపు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు..%ూ+=ూ% వెబ్సైట్ లో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించామని, అయినప్పటికీ ఇంకా 12 అర్జీలను (%ఎవ్ ృశీ ఱఅవష%) అధికారులు చూడలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డిఎస్డిఓ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, పత్తికొండ లాగిన్ల లో 7 రోజుల క్రింద అర్జీలు వచ్చాయని, వాటిని ఓపెన్ చేసిచూడలేదని, ప్రతి సారి గుర్తు చెయ్యాలా అని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.. అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు..రీఓపెన్ కేసులకు సంబంధించి 25 అర్జీలు వచ్చాయని, ఆర్డీఓ, కర్నూలు కు సంబంధించి 7 కేసులు రీఓపెన్ అయ్యాయని, ఎక్కువ శాతం కర్నూలులో అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని, రీఓపెన్ కేసుల మీద విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీఓను ఆదేశించారు. సర్వే శాఖ కు సంబంధించి 5 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.సిఎం గ్రీవెన్స్ కు సంబంధించి 18 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అందులో పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 4, దేవాదాయ, ఎసిబి, జిల్లా రిజిస్ట్రార్, డిఎస్పీ కర్నూలు వద్ద ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొనా

# ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ఉత్పత్తులను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం







## జిల్లాలో 141 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ఉత్పత్తులను తిని ఆరోగ్యాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు..

కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం స్టాల్ ను కలెక్టర్ ప్రారంభించారు..స్టాల్ లో ఏర్పాటు చేసిన ఆహార ఉత్పత్తులు, కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం అమలుకు ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు..జిల్లాలో 141 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు చేసి 18 వేల ఎకరాల్లో రసాయనాలు లేకుండా పంటలను సాగు చేయడం జరుగుతోందన్నారు.. రైతుకు నిరంతర ఆదాయం వచ్చేలా ఏటీఎం ( ఎనీ టైం మనీ) మోడల్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కలెక్టర్ తెలిపారు. 20 సెంట్ల విస్తీర్ణంలో చిన్న కమతాల్లో ప్రకృతి వ్యవసాయం అమలు ఏటీఎం ల ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు..ఏడాది పొడవునా కూరగాయలు, ఆకుకూర ల పంటలను సాగు చేసుకుని రైతుకు నిరంతర ఆదాయం వచ్చేందుకు ఇవి ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో 500 ఏటీఎం మోడల్స్ సాగుచేస్తున్నారని తెలిపారు..పంటలకు వాడుతున్న రసాయనాల కారణంగా సాగు భూమి నిస్సారమైపోతుందని, నేల సేంద్రియ కర్బన పదార్థాలను కోల్పోయి పంటల సాగుకు పనికి రాకుండా అయ్యే అవకాశం ఉందన్నారు.. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి, పండించిన ఆహార ఉత్పత్తులు తినడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండడంతో పాటు దీర్ఘకాలంలో పర్యావరణం దెబ్బ తినకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతి వనరులను అందించిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. . ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పండించిన పంటలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు...హాస్టల్స్, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో న్యూట్రి గార్డెన్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.ఎల్.వరలక్ష్మి, రైతు సాధికార సంస్థ డిపిఎం చంద్రశేఖర్, కన్సల్టెంట్ లక్ష్మయ్య, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు







## - ప్రారంభించిన డిప్యూటీ ఇఓ మహబూబ్ బేగ్, టిడిపి జిల్లా కార్యదర్శి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియం నందు ప్రపంచ సైన్స్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ, బాలల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజంలో అవయవ దానం గురించి అవగాహన, విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను పర్యావరణ పరిరక్షణలో కృత్రిమ మేధపాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైనార్టీ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన్నటట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. మన దేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఎంఇఓ బ్రహ్మం నాయక్, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, ఉస్మాన్ భాష, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, గ్రీన్ కాప్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 36 పాఠశాలలకు చెందిన 360 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలకు, 60 మందికి పైగా విద్యార్థులు ఉపన్యాసాల పోటీలకు హాజరయ్యారు. ముఖ్య ఆతిథి ఫిరోజ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పెంపొందించే విభిన్న కార్యక్రమాలు చేపట్టడం చాలా హర్షించదగ్గ విషయమని, రెడ్ క్రాస్ సొసైటీకి అన్ని విషయాలలో సహాయ సహకారం అందజేస్తామన్నారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మహబూబ్ బేగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైవిధ్యమైన అంశాలతో విభిన్న పద్ధతులతో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని అభినందించారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులను వ్యాసరచన పోటీలకు అబ్జర్వర్లుగా, ఉపన్యాస పోటీలకు జడ్జిలుగా కేటాయించి కార్యక్రమం విజయవంతానికి ఎంతో సహకరించారని వారికి ధన్యవాదాలు తెలిపారు.




# భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కి ఘనంగా నివాళి



## -ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మినార్ దగ్గర వారి జయంతి సందర్భంగా వారికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా శాఖ మంత్రివర్యులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యావేత్త, భారతరత్న, స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు . ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) , యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) తో సహా అత్యున్నత విద్యా సంస్థల ఏర్పాటుకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు . మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %-% ఐఐటీ ఖరగ్‌పూర్ ను స్థాపించారని . ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్), సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీ మరియు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) వంటి సంస్థలు ఆయన మార్గదర్శకత్వంలో స్థాపించబడ్డాయన్నారు . జీవితకాలంలో విద్యారంగంలో చేసిన కృషిని పురస్కరించుకుని ప్రతి ఏడాది మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని సభిహా పర్వీన్ , టిడిపి కౌన్సిలర్లు , వార్డు ఇన్చార్జిలు , నాయకులు మరియు మైనార్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు




## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం.



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్** సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమి తులయ్యారు. సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇవాళ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ సీజేఐ ఎన్వీరమణ తదితరులు పాల్గొన్నారు. వచ్చే ఏడాది మే 13వ తేదీ వరకు సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నాకొనసాగనున్నారు. ఎన్నికల బాండ్లు, ఈవీఎంలు, ఆర్టికల్ 370 తదితర కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక తీర్పులిచ్చారు. న్యాయ వ్యవస్థలో శిఖరాగ్రస్థానానికి సంజీవ్ ఖన్నా న్యాయ వ్యవస్థలో శిఖరాగ్రస్థానానికి చేరుకున్నారు. జిల్లా కోర్టులో న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన ఆయన భారత ప్రధాన న్యాయమూర్తిగా కర్తవ్యాన్ని నిర్వహించనున్నారు.

సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారం ముగియడంతో సంజీవ్ ఖన్నా పదవీ బాధ్యతలు చేపట్టారు..

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి





## -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు





**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**ఈరోజు స్థానిక ఎస్వి కాంప్లెక్స్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మూలన అబుల్ కలాం ఆజాద్ యొక్క 136వ జయంతి వేడుకలు వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి , నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు నగర మేయర్ బి వై రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేత్త సెక్యులర్ భావాలు కలిగిన శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విభజన వ్యతిరేకించి పాకిస్తాన్ ప్రధానమంత్రి పదవిని కూడా వద్దనుకొని భారతదేశంలో విద్యాశాఖ మంత్రిగా కొనసాగాలని నిర్ణయం తీసుకుని దేశంలో విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని కొనియాడారు. రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మంచి కవి అని ఎన్నో గ్రంథాలు భారతదేశ విద్యా వ్యవస్థ పై రచించారని కొనియాడారు బి వై రామయ్య మాట్లాడుతూ మన విద్యా వ్యవస్థ సెక్యులర్ భావాలతో కూడిగి ఉండడానికి ఆయనే అని తెలియజేశారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ సమీపంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**పల్లె వెలుగు న్యూస్ చాగలమర్రి న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలో 17వ వార్డులో పాత బస్టాండ్ సమీపంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు యం. ఎస్ అన్సర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా

అఖిలప్రియ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ నంబర్ మౌలాలి , 4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు , టిడిపి ప్రధాన కార్యదర్శి హనీఫ్ , విద్యా కమిటీ చైర్మన్ జల్సా గౌస్ ,పీరమ్మ గారి హుస్సేన్ షావల్లి , అబ్దుల్లా,మాబుపీరా, ఎస్.పి.మాబాషా, గడేకారి మహమ్మద్ , ఇమామ్ హుస్సేన్ , పార్టీ అభిమానులు , తదితరులు పాల్గొన్నారు .



## అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాపు యజమాని షేక్ అమీర్ భాష , షేక్ అక్బర్ బాషా ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొని అమన్ కూల్ డ్రింక్స్ అండ్ ఫ్రూట్ జ్యూస్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా యువకులు అన్ని రంగాలలో రాణించాలని పదిమందికి ఉపాధి అవకాశం కల్పించే విధంగా ఉండాలని ఫిరోజ్ తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

### బాధ్యత కుటుంబానికి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**జూపాడుబంగ్లా నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూపాడుబంగ్లా మండలానికి రూ. 8,00,000 లక్షల రూపాయలు మంజూరు చేశారు. జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన శివకుమార్ కు రూ. 8,00,000/- లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిది చెక్కు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య కు కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూలు విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా, ఆళ్ళగర మండలం కోటకందు కూరు మోడల్ స్కూల్లో విద్యార్థులకు చదువుపైన మరియు పరీక్షల విషయంలో ఎటువంటి మానసిక ఒత్తిడికి

గురి కారాదని శాంతిరాం వైద్య శాల మనసిక వైద్యురాలు డాక్టర్ సింధూజ పేర్కొన్నారు. జాతీయ విద్యా దినోత్సవంలో జంగంగా సోమవారం స్థానిక మోడల్ స్కూలు విద్యార్థులు, కస్తూరిబా బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతో నేటి కాలంలో ఒత్తిడి అనేది చాలామందిలో ఎక్కువైందని, ఆందోళన, వ్యాకులత లు ఎక్కువై ఆత్మహత్యలకు పాల్పడటం జరుగు తోందని, దానిని అధిగమించాలని వారు సూచించారు. ఒత్తిడి అనేది ఒక మనసిక ప్రతి స్పందన అని పరీక్షలంటే భయపడటం కాని దానికి దూరం అవ్వడం చేయ రాదని చెప్పారు. పరీక్షలున్నప్పుడు ఒత్తిడి అనేని ఉంటేనే మంచి మార్కులు తెచ్చుకొనే అవకాశం వుంటుందిని తెరిపారు. ఈ కార్యక్రమంలో డాకర భవ్య, డాక్టర్ చరణ్ ,నరేంద్ర , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి.

### ఎఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నికలో పాల్గొన్న ఎఐఎఎఫ్ సీనియర్ నాయకులు భార్గవ్, ధనుంజయ.




**బేతంచెర్ల నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణంలోఈ నెల 14 వతేది (గురువారం) నాడు జరిగే ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండని, ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నా భార్గవ్,నంద్యాల జిల్లా కార్యదర్శి ధనంజయ పిలుపు నిచ్చారు. సోమవారం ఎఐఎస్ఎఫ్ బెతంచెర్ల మండలకమిటీ సమావేశమును,బేతంచెర్ల పట్టణం లోని పాణ్యం జూనియర్ కాలేజ్ నందు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నా ఉదయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల మండల ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయుడు,కార్యదర్శిగా అనీల్ తో పాటు 11 మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింంది.అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో జరగబోయే ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలనీ ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్,జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామిలు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయ్ మాట్లాడుతూ ఈనెల 14న నంద్యాల పట్టణంలో ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించడం జరుగునని వారు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రథమ మహాసభలో నంద్యాల జిల్లా విద్యారంగం అభివృద్ధిపై చర్చించుకుని,నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విద్యాలయాలను నెలకొల్పడానికి,జిల్లాలో సొంత భవనాలు లేనటువంటి హాస్టళ్లకు, సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని, మెస్సు కాస్మోటిక్ బిల్లులను పెంచాలని, రాయలసీమ యూనివర్సిటీ అనుబంధం ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేసి, పీజీ విద్యార్థులకు ఉన్నత విద్యాలకు అవకాశంకల్పించాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని,ఈ అంశాల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈ జిల్లా మహాసభలు దోహదపడతాయని తెలిపారు. కావున నంద్యాల పట్టణంలో ఈనెల 14వ తేదీన జరగబోయేటువంటి ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన మహాసభకు వేలాదిగా విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ఎఐఎస్ఎఫ్ నాయకులు తరుణ్, బాలకృష్ణ, హర్ష, ప్రదీప్, కిరణ్ మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళ ప్రాణాలు కాపాడిన వ్యక్తిని అభినందించిన ...

### జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్



**కర్నూలు.పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....**

.మహిళ ప్రాణాలు కాపాడిన ఎమ్ . రాజేషన్ ను జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ అభినందించి , నగదు రివార్డు అందజేశారు. ఈ సంధర్బంగా సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సిపిఎం కొట్టాలకు చెందిన ఎమ్. రాజేష్ ను, కర్నూలు ఒన్ టౌన్ కానిస్టేబుల్ కాశిం యాదవ్ ను శాలువతో సన్మానించి అభినందించారు.

చాకచక్యంగా , సమయస్ఫూర్తిగా వ్యవహరించి మహిళ ప్రాణాలు కాపాడడంతో జిల్లా ఎస్పీ వారి సాహసాన్ని అభినందించారు.

కెసి కెనాల్ లో వరద ప్రవాహం లెక్కచేయకుండా సాహసోపేతంగా ఓ వ్యక్తిని కాపాడడం అభినందనీయమన్నారు.

**జరిగిన విషయం...**

కర్నూలు , కల్లూరు ఎస్టేట్ కు చెందిన జంగం నిర్మలమ్మ(50 సం.రాలు) కుటుంబ సమస్యలతో కెసి కెనాల్ లో దూకింది. నీటి ప్రవాహంలో కొట్టుకొని పోతుండగా సిపిఎం కొట్టాలకు చెందిన ఎమ్. రాజేష్ కెనాల్ లో దూకి నిర్మలమ్మను కాపాడడం జరిగింది.

నిర్మలమ్మను వెంటనే కర్నూల్ ఒన్ టౌన్ పోలీసుస్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ కాశిం యాదవ్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి మెరుగైన వైద్యం చేయించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉంది.ఈ కార్యక్రమంలో కర్నూలు ఒకటవ పట్టణ సిఐ రామయ్యానాయుడు ఉన్నారు.

# జాతీయ రహదారులు, రైల్వేల నిర్మాణాల భూసేకరణను పూర్తి చేయండి







### -అన్ని పారామీటర్లలో నంద్యాల జిల్లాను టాప్ ఫైవ్ లో వుంచండి


### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్** ):జాతీయ రహదారులు, రైల్వే నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ లో వున్న భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో ప్రగతి అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ రహదారులు, రైల్వే నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కూడ సమీక్షిస్తున్నారని జిల్లాలో పెండింగ్లో ఉన్న భూసేకరణను పూర్తి చేసేందుకు ఆర్డీఓలు తాసిల్దార్లతో సమీక్షించి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. త్వరలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉన్న నేపథ్యంలో అభివృద్ధికి సంబంధించి అన్ని పారామీటర్లలో రాష్ట్రంలో నంద్యాల జిల్లా టాప్ ఫైవ్ లో ఉండాలని... దిగువ పది జిల్లాలలో ఉంటే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అన్ని పారామీటర్లలో గ్రీన్ మార్క్ ఉండేలా పనులు చేపట్టి పూర్తి చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో లేబర్ మొబలైజేషన్, దినసరి వేతన రేటు పెంపు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, హార్టికల్చర్ ప్లాంటేషన్ తదితర అంశాలలో వెనుకబడి ఉన్నామని వచ్చే గురువారం నాటికి వంద శాతం లక్ష్యం పూర్తి చేయాలని ఏపీడీలను కలెక్టర్ ఆదేశించారు. గోకులం షెడ్లు, పల్లె వనాలు, సోకు పిట్ల నిర్మాణాలకు మంజూరు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నిస్తూ సంబంధిత ప్రతిపాదనలను వెంటనే పంపాలని కలెక్టర్ ఆదేశించారు.పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలలో మంజూరు అయిన 1026 సీసీ రోడ్ల నిర్మాణాలకు గాను 170 పనులు గ్రౌండ్ అయ్యి 33 పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన నిర్మాణాలన్నీ గ్రౌండింగ్ కావడంతోపాటు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతోపాటు 15 రోజుల పాటు క్యూరింగ్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ సూచించారు. అపార్ ఐడి జనరేటర్ కు సంబంధించి విద్యార్థుల పుట్టిన తేదీ సర్టిఫికెట్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని డీఈఓ, డివిఇఓ లను కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్లు త్రాగునీటి వసతి, సోక్ పిట్ల నిర్మాణాల పనుల ప్రగతిలో వెనుకబడి ఉన్నామని ఇకపై రోజువారి ప్రగతిపై నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలు 25 శాతం ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని... ఇందుకు గల కారణాలను వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ లు విశ్లేషించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చదువుకున్న ఎస్ హెచ్ జి మహిళలను విద్యా వాలంటీర్లుగా గుర్తించి ఉచితంగా విద్య బోధించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి, ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడతలో 26,000 మంది వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం పర్యటనను అధికారులందరూ టీం స్పిరిట్ తో విజయవంతం చేశారని ఇదే స్ఫూర్తి మున్ముందు కూడా కొనసాగించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి గైరాజరైన కొంతమంది జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈనెల 14 నుండి అన్ని గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అందరికీ క్యాన్సర్ పరీక్షలు, క్యాన్సర్ పై విజయం - స్క్రీనింగ్ తో సాధ్యం అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు.

# శివారు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 18 అర్జీలు



**కర్నూలు .పల్లె వెలుగు న్యూస్ బ్యూరో........**

నగరంలోని శివారు కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 18 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ (టిడ్కో) అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..**

1. సొంత ఇల్లు లేని తమకు టిడ్కోలో గృహాలు ఇవ్వాలని పలువురు దరఖాస్తులు ఇచ్చారు.

2. వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్-4 లోని ప్రేమనగర్ నందు కొంతమంది జననివాసాల మధ్య పశువులను పెంచుకుంటూ, పరిసర ప్రాంతాలను పాడు చేస్తున్నారని స్థానికులు పుల్లారెడ్డి, ఉమాపతి, సంజమ్మ తదితరులు ఫిర్యాదు చేశారు.

3. స్థానిక చెక్పోస్ట్ సమీపంలోని బిఆర్ అంబేద్కర్ కాలనీ వాసులకు ఇంటి, కొళాయి పన్నులు వేసి, కాలనీలో రహదారులు మురుగు కాలువలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు వినతిపత్రం సమర్పించారు.

4. జోహారపురం గోకారి నగర్ అలాగే గుత్తి పెట్రోల్ పంపు సమీపంలో సప్తగిరి కాలనీ నందు రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సరఫరా చేయాలని సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు బి.వెంకటస్వామి, స్థానికులు నాగేంద్ర, మద్దమ్మ తదితరులు కోరారు.

5. బాలాజీ నగర్ సమీపంలోని బంజారా కాలనీలో ఓ అపార్ట్మెంట్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని పరిసరాల వాసులు రామిరెడ్డి, అన్సర్ హుస్సేన్, అంజీ, ఏక్బాల్ ఉన్నిసా ఫిర్యాదు చేశారు.

6. మారుతీ నగర్, జ్యూడిషియల్ కాలనీల మధ్యనున్న పార్కులో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, గేటు, దీపాలు వంటి మరమ్మత్తు పనులను చేపట్టాలని స్థానికులు వై.పుల్లారెడ్డి, డి.చాంద్ హుస్సేన్, నాగేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు చేశారు.

7. వై.జంక్షన్ సమీపంలో అశోక్ గార్డెన్స్ వద్ద తమ ఇళ్ళకు తాగునీటి పైప్‌లైన్ 100 మీటర్ల దూరంలో ఉందని, దానిని తమ ఇళ్ళుల వరకు విస్తరించాలని స్థానికులు రాఘవేంద్ర రెడ్డి, జి.కృష, ప్రనీత్ కోరారు.

8. కొత్తపేట తమ నివాసాల మధ్య ఓ వ్యక్తి మాంసపు దుకాణాన్ని ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం చేస్తున్నారని స్థానికులు బి.విజయ్ కుమార్, బి.వీరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు.

9. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ గణేష్ నగర్ నందు తాగునీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికులు అన్నపూర్ణమ్మ, రమేష్ కుమార్ రెడ్డి అర్జీ ఇచ్చారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...

### కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 86 ఫిర్యాదులు .

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.



**కర్నూలు .పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.........**కర్నూలు, కోత్తపేట కర్నూల్ టు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 86 ఫిర్యాదులు వచ్చాయి.**

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) గూడూరు కు చెందిన సుభాకర్ ఎమ్మిగనూరులో యోగా టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 6 లక్షలు తీసుకొని నంద్యాల లోటస్ అకాడమిలో ఒక నెల పాటు శిక్షణ ఇప్పించి మోసం చేశాడని కర్నూలు కు చెందిన శ్వేతారెడ్డి ఫిర్యాదు చేశారు.

2) పొట్లపాడు గ్రామానికి చెందిన తగ్గుల్లె నాగరాజు ఎపి మోడల్ స్కూల్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని దేవనకొండ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన అన్వేష్ ఫిర్యాదు చేశారు.

3) పొలం ఆన్ లైన్ లో నమోదు చేస్తామని చెప్పి మహేష్ రూ. 2 లక్షల 65 వేలు తీసుకొని మోసం చేశాడని దేవనకొండ మండలం, పల్లెదొడ్డి గ్రామానికి చెందిన భీమలింగడు ఫిర్యాదు చేశారు.

4) నా అల్లుడు శేఖర్ నా బిడ్డ పద్మావతిని కొట్టి తీవ్రంగా గాయపరిచాడని , నా కుమార్తెకు మరియు పిల్లలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి మండలం , బాగోలి గ్రామం కు చెందిన సోమేష్ ఫిర్యాదు చేశారు.

5) ప్లాట్ కోనుగోలు చేయడానికి రూ. 50 లక్షలు కట్టాము. ప్లాట్ రిజిస్ట్రేషన్ కాదని చెప్పారు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే కర్నూలుకు చెందిన వసంతకుమారి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతుందని కర్నూలు, గురురాఘవేంద్రనగర్ కు చెందిన రామ్మోమోహన్ ఫిర్యాదు చేశారు.

6) నా ప్రమేయం , సంతకం లేకుండానే నా ఆధారాలతో నా పేరు మీద , మా బావ ప్రసాద్ , క్రెడిట్ కార్డు లోన్ రూ. 5 లక్షలు, బిజినెస్ లోన్ రూ. ఒక లక్ష తీసుకొని తిరిగి కట్టకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వెల్దుర్తి కి చెందిన రాజేష్ ఫిర్యాదు చేశారు.

7) ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పి జాయ్ హోమ్స్ కు చెందిన చంద్రకంటి రామక్రిష్ణ ఏ కిషన్ డబ్బులు తీసుకొని ఇప్పుడు ఇంకా ఎక్కువ డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , గణేష్ నగర్ కు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ శివశంకర్ ఉన్నారు.



# ప్రజా సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించండి.



## -పిజిఆర్ఎస్ కు 195 దరఖాస్తులు
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్** ):ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తున్న ప్రజా ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి నిర్ణీత కాల వ్యవధిలో సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఇప్పటివరకు స్వీకరించిన 4239 దరఖాస్తులలో 3313 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. నిరీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 885 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బియాండ్ ఎస్ఎల్ఎ లో ఉన్న 44 దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. సీఎమ్ఓ కార్యాలయపు ఫిర్యాదులు 18 మంది అధికారుల వద్ద పెండింగ్ లో వున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. పది మండలాలకు సంబంధించిన రెవెన్యూ దరఖాస్తులు వితిన్ ఎస్ఎల్ఎ లో పెండింగ్లో ఉన్నాయని సంబంధిత తాసిల్దారులతో ఆర్డివోలు సమీక్ష నిర్వహించి క్లియర్ చేయాలన్నారు. పాణ్యం, జూపాడుబంగ్లా, చాగలమర్రి మండలాలలో సరిగా రెడ్రెస్ చేయని కారణంగా కలెక్టర్ లాగిన్ లో రీఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి జిల్లా అధికారి స్వయంగా ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన 41 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపీడీఓలు, తాసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు నిఘా ఉంచి పనులు పురమాయించాలని కలెక్టర్ సూచించారు. ఏపీ సేవ సర్వీస్ లలో 1075 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్నాయని ఆర్డీఓ, తాసిల్దారులు దృష్టి సారించి క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 195 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.







# దేశాభివృద్ధికి మౌలాన అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం





## -విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి పది మందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్** దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.



జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రగతికి, దేశ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాలీ, హిందీ తదితర ఎన్నో భాషలు నేర్చుకోవడంతోపాటు తత్వశాస్త్రము, గణితము, చరిత్రలను అభ్యసించి తొలి విద్యాశాఖ మంత్రిగా దీర్ఘకాలం పనిచేసి దేశానికి విశిష్ట సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు. నేటి విద్యార్థులు కూడా ఆయన బాటలో నడిచి కొత్త విషయాలు నేర్చుకుని సమాజానికి ఏ విధంగా తన వంతు కృషి చేయగలమో నిర్దేశించుకోవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు. హిందూ, ముస్లిం సఖ్యతకు ఎంతో కృషి చేసి అందరూ కలిసిమెలిసి ఉండాలనే లక్ష్యంతో ద హిలాల్ పత్రికను స్థాపించి ఐక్యతకు అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారన్నారు. ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే విద్య ఎంతో అవసరమని విద్య యొక్క ప్రాధాన్యతను విస్తృతంగా వ్యాప్తి చెందించడంలో అబుల్ కలాం ఆజాద్ విశిష్ట కృషి చేశారన్నారు. విద్యార్థులు ఉత్తమంగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించడంతోపాటు పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కలెక్టర్ ఉద్బోధించారు. కనీసం డిగ్రీ ఉత్తీర్ణత అయితే అన్ని పోటీ పరీక్షలకు అర్హత సంపాదించుకోవచ్చున్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నియంత్రించి పిల్లలను బాగా చదివించి కెరీర్ పరంగా ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. చెడు వ్యసనాలు, చెడు సాన్నిత్యానికి బానిస కాకుండా చదువు, ఆటపాటల పట్ల తల్లిదండ్రులు, గురువులు దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాపై ఆధారపడకుండా స్థానిక గ్రంథాలయాలకు వెళ్లి బుక్ రీడింగ్ అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అన్ని విధాల చురుకుగా ఉండగలిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మన జిల్లాలో ఉండడం గొప్ప అవకాశం అని ఉర్దూ పాఠశాలలు, కళాశాలలకు ఉన్న సమస్యలపై మంత్రి మార్గదర్శకాలతో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మైనార్టీల సంక్షేమ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన కళా నృత్యాలు ఆహుతులను ఆకర్షణీయంగా ఆకట్టుకున్నాయి. అనంతరం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి, గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.



## కేసీ కాలువపై వంతెన నిర్మించండి- మాల మహానాడు

**పాములపాడు నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్**

మండలంలోని, కోల్స్ ఆనందపురం గ్రామం దగ్గర కేసి.కెనాల్ మీద ఉన్న శిథిలావస్థకు చేరిన పురాతనమైన బ్రిడ్జిని కూలగొట్టి, వెంటనే కొత్త బ్రిడ్జిని నిర్మించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, మరియు గ్రామ పెద్దలు కె.యోహాన్, పాస్టర్ గుండెపోగు.యేసన్న, ఎ.చిన్న దానమయ్య, బీసీ సంఘం నాయకులు ముద్రగడ.శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఈ కోల్స్ ఆనందపురం గ్రామం దగ్గర ఉన్న కెసి.కెనాల్ బ్రిడ్జిని స్వాతంత్రానికి పూర్వం విక్టోరియా మహారాణి దాదాపు 130 సంవత్సరాల క్రితం నిర్మించినదని అన్నారు. ఎక్కడైనా సరే ఏ కట్టడమైన 100 సంవత్సరాలు పూర్తి అయితే దానిని ప్రభుత్వాలు కూలగొట్టి, కొత్త కట్టడాలు నిర్మిస్తారని అన్నారు. ఇక్కడ ఉన్న బ్రిటిష్ కాలం నాటి పురాతనమైన కేసి.కెనాల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి, ఏ క్షణంలోనైనా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న దానిని ఏ నాయకుడు కానీ, ఏ అధికారి కానీ పట్టించుకోవడం చాలా బాధాకరం ఉన్నారు. కోల్స్ ఆనందపురం దళిత గ్రామం అంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు చిన్న చూపా అని అన్నారు. రాజకీయ నాయకులకు ఈ గ్రామం ప్రజల యొక్క ఓట్లు కావాలి కానీ, వారి అభివృద్ధి మాత్రం గాలికి వదిలేసి తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామం దగ్గర వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం కొరకు పిల్లర్ల వరకు లేపి, నాకు నష్టం వస్తుందని కాంట్రాక్టర్ పారిపోవడం జరిగింది. అప్పటినుండి ఇప్పటిదాకా ఈ గ్రామాన్ని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పురాతనమైన బ్రిడ్జి మీద జూటూరు, ఆనందపురం, కొత్త సిద్దేశ్వరం, రామసముద్రం, తరిగోపుల, తదితర గ్రామాల వాళ్లు రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ బ్రిడ్జిలో బర్రెలు, ఆటో, ట్రాక్టర్ ఏవి వచ్చినా కూడా ఇతరులు ఎదురుగా పోవడానికి వీలు లేదు, అవి దాటే వరకు యువతల గట్టుపైన గానీ,అవతల గట్టుపైన కానీ నిలబడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీనిని బట్టి మనం గమనిస్తే స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు కావస్తున్నా కూడా దళిత గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అందరికీ అర్థమవుతున్నదన్నారు. కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా,ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య లు వెంటనే స్పందించి, ప్రత్యేక చర్యలు తీసుకొని కోల్స్ అనంతపురం గ్రామం దగ్గర కేసీ. కెనాల్ పై విశాలమైన కొత్త బ్రిడ్జిని నిర్మించి,ఈ పురాతనమైన బ్రిడ్జిని కూలగొట్టి ప్రజల రాకపోకలకు దారి చూపాలని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించకుంటే రాబోయే ఎటువంటి ఎలక్షన్లలో మా గ్రామంలో ఎవరు కూడా ఓటు వేయరని గ్రామ పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె.శరత్ బాబు, ఎం.పెద్దయేసు, కె.మైమాకర్, కే.నాగేశ్వరరావు, జయన్న, పి.రాజేష్, ఎం.మనోహర్, పి.దావీదు, బి.బేనాజి, బి.పవన్ గోవిందు,తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని చురుకుగా ఉంచుకోవచ్చు

### -డాక్టర్ ఓంకారం సింధుజ

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్** శాంతిరామ్ జనరల్ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజీ వారి బృందం ఆళ్లగడ్డలోని జిల్లా పరిషత్ స్కూల్ నందు ప్రముఖ మానసిక వ్యాధుల వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ మానసిక వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళల ఆరోగ్యం అనేది సామాజిక, ఆర్థిక మరియు వైద్య పరంగా చాలా ముఖ్యమైన విషయమని డాక్టర్ ఓంకారం సింధుజ అన్నారు.మహిళలు ప్రత్యేక శారీరక మరియు మానసిక అవసరాలతో ఉంటారు. అందువల్ల వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరం డాక్టర్ సింధుజ తెలిపారు.మహిళల ఆరోగ్యానికి ముఖ్యమైన అంశాలు పోషణ, వ్యాయామం, మానసిక ఆరోగ్యం మరియు రోగ నిరోధక వ్యవస్థను బలపరచడం.సరిగ్గా ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన ఫలాలు, కూరగాయలు మరియు ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని చేర్చడం చాలా ముఖ్యం అని డాక్టర్ సింధుజ అన్నారు.రోజూ కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని చురుకుగా ఉంచుకోవచ్చు. మానసిక ఆరోగ్యం కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఒత్తిడి, ఆందోళన మరియు డిప్రెషన్ వంటి సమస్యలు కీళ్ల మరియు హృదయ సంబంధిత వ్యాధులకు దారితీస్తాయి.అందువల్ల, సరైన నిద్ర, విశ్రాంతి మరియు ఆత్మశాంతి సాధనాలు చేయడం చాలా ముఖ్యం.మహిళలు కూడా పరీక్షలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. వివిధ ఆరోగ్య పరీక్షలు, వార్షిక స్రావ పరీక్షలు మరియు మూత్రపిండాల ఆరోగ్య పరీక్షలు చాలా ముఖ్యమైనవి. ఇవి సమస్యలు బయటపడటానికి సహాయపడతాయి.మహిళల ఆరోగ్యం పై దృష్టి పెడితే సమాజంలో మహిళల స్థానాన్ని బలపరచవచ్చు. ఆరోగ్యవంతమైన మహిళలు, ఆరోగ్యవంతమైన కుటుంబాలను మరియు సమాజాన్ని నిర్మించడానికి దోహదపడతారు. కాబట్టి, మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం అత్యంత కీలకం.ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య, డాక్టర్ సాయి చరణ్ లు మరియు శాంతరం జనరల్ హాస్పిటల్ వారి పిఅర్ఓ లు వై వి రమణ , డి కిషోర్ బాబు లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేస్తాం:- సిపిఎం



**పాములపాడు నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రంలోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో 7వ మహాసభ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బి.రామేశ్వరరావు జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి, సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామేశ్వరావు, యేసు రత్నం, తదితర నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ మహాసభకు ఎస్.బాలయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి. రమేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా పోరాటాలు చేస్తుందన్నారు. దేశంలో ఉన్న సంపదను కేంద్ర ప్రభుత్వం అదానికి, అంబానికి ఊడిగం చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ తీసుకువచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం మునుముందుగా అమలు చేయడానికి పూనుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి, ప్రజా సమస్యలు పరిష్కరించకుండా, ప్రజలపై 18 వేల కోట్ల రూపాయల ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నారు అన్నారు. దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, టి.వెంకటేశ్వరరావు, మేకల.రాజు, రమణమ్మ, బాలయేసు, ఏసేపు, రంగస్వామి, ఎస్ ఆర్.రమణ, జి. గోవిందు, వి.రామకృష్ణుడు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## చెంచులకు పక్క గృహాలు నిర్మించాలి

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 ..పల్లె వెలుగు న్యూస్** పాణ్యం చెంచు కాలనీలో చెంచు కుటుంబాలకు సొంత గూడు లేక అవస్థలు పడుతున్నారని, గూడెంలో నివసిస్తున్న గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించి వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.నంద్యాల జిల్లాలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ గిరిజన సంఘం నాయకుడు నాగశేషు మాజీ జడ్పిటిసి నారాయణమ్మ ఆధ్వర్యంలో పాణ్యం చెంచు గుడానికి చెందిన 200 మంది ఇల్లు లేని గిరిజనులు గంటన్నర పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రవి నాయక్ నారాయణమ్మ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాణ్యం మండలం చెంచు గూడెంలో కొన్ని దశాబ్దాలుగా నివాసముంటున్నారు అయితే ఇందిరాగాంధీ హయాంలో వీళ్లకు ఇళ్ల నిర్మాణం చేపట్టారు అప్పటినుండి ఇప్పటిదాకా ఇలాంటి మౌలిక సదుపాయాలు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడుపడిన బిల్డింగ్ కావడంతో శిథిలావస్థకు చేరి కుళ్ళిపోయి కొన్ని ఇండ్లు వర్షానికి తడిచి పడిపోయి ప్రమాదవశాత్తుగా గతంలో చెంచులు మృతి చెందారని అన్నారు. ఇప్పటికీ కొన్ని ఇండ్లు శిథిలావస్థలో పడిపోయే ప్రమాదంలో ఉన్నాయన్నారు. గూడెంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి యోజన కింద జన్మన్ పథకం ద్వారా ఇల్లు మంజూరయ్యాయని, తక్కువ బడ్జెట్ కేటాయించడంతో ఇండ్లు కట్టుకునే స్తోమత చెంచులకు లేదు కాబట్టి ఐటిడిఏ అధికారులు పర్యవేక్షించి, వారి స్థితిగతులను అడిగి తెలుసుకుని ప్రతి కుటుంబానికి పక్క ఇండ్లు నిర్మాణం చేపట్టేలా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఆర్ డి టి సంస్థ వారు వీళ్లను గుర్తించి ఇళ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేయాలని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పాణ్యం చెంచు కాలనీ కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

**స్పందించిన డిఆర్ఓ..**

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనుల వద్దకు డిఆర్ఓ వచ్చి ఇళ్ల నిర్మాణానికి కలెక్టర్ తో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఐటిడి అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డిఆర్ఓ రామ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం చెంచు గూడెంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు మహిళలు పాల్గొన్నారు.

# హరిహర అభేదం కార్తీకం

## -ఘనంగా ప్రారంభమైన కార్తిక మాస ధార్మిక సప్తాహ వేడుకలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్ భక్తి భావనకు కార్తిక మాసానికి మించిన మాసంలేదని, హరిహరులకు భేదం లేదని నిరూపించేది కార్తిక మాసమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్తిక మాస విశిష్టతపై మండల కేంద్రమైన ఓర్వకల్లు లోని శ్రీ జీవేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన ధార్మిక ప్రవచన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తదనంతరం కార్తిక సోమవార విశిష్టతపై తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి చేసిన ప్రవచనం భక్తులను తన్మయులను చేసింది. దేహశుద్ధితో పాటు ఆత్మ శుద్ధిని కలిగిఉండాలని పిలుపునిచ్చారు. తదనంతరం శివనామ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ప్రముఖులు యం. రాంభూపాల్ రెడ్డి, లింగం వెంకట కృష్ణయ్య, ప్రముఖ వ్యాపారవేత్త పచ్చ సాయి వరప్రసాద్, యం.గోవిందరెడ్డి, తోట కాంతారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, కొవ్వూరు వెంకటేశ్వర్లు, సి.భాస్కర్ రెడ్డి, టి.శ్రీరామి రెడ్డి , సి.వి.రమణా రెడ్డి, పి.మాధవరెడ్డి, పార్థసారథి రెడ్డి, బి. ఎన్. కాంతయ్య, కె.వెంకట రామిరెడ్డి, కె.చిన్నయ్య, కురువ అల్లాస్వామి, చలపతి రెడ్డి, చిన్న నాగేశ్, దామోదర్, డీలర్ రామిరెడ్డి, అయ్యప్ప మరియు శివ దీక్షా స్వాములు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పసలేని ప్రభుత్వ బడ్జెట్

## -బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు లేవు

## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించిన బడ్జెట్ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కింద సరిపోదని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి ఏమాత్రం సరిపోవని పసలేని ప్రభుత్వ బడ్జెట్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ ఉద్యోగ జీతాలు ఆయా శాఖల నిర్వానికి ఎక్కువ ఖర్చువుతుందని. బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు లేవని . కొత్త జిల్లాలకు నిధులు కేటాయించలేదని. చేనేత రంగానికి మత్స్య శాఖలకు బడ్జెట్లో వూసే లేదని. మైనార్టీ శాఖకు కేటాయించిన నిధులు మైనార్టీ లకు ఇచ్చిన హామీలకే సరిపోదని గృహ నిర్మాణ లకు. గ్రామాభివృద్ధిలకు రోడ్లు భవనాలకు వ్యవసాయ శాఖలకు పాఠశాల ఉన్నత విద్యలకు మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులు తూతూ మంత్రంలా ఉన్నాయని పేరుకు మాత్రమే బడ్జెట్గా ఉన్న ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు.

# మహానందీశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకానికి విరాళాలు



మహానంది నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్ మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేశారు.సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పాలిమర్స్ వ్యాపార సంస్థ శ్రీనివాస రెడ్డి నిత్య అన్నదానానికి 1,01116 రూపాయల చెక్కును విరాళంగా ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డికి అందజేశారు.విరాళంగా అందజేసిన దాతను అభినందించి,శేషవస్త్రంతో సత్కరించి,బాండు,స్వామివారి ప్రసాదాలు అందజేశారు.మరియు నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ చెందిన కృష్ణమూర్తి జ్యోతి దంపతులు అన్నదాన పథకానికి రూ.34,000 విరాళంగా అందజేశారు.వీరిని స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి,బాండును ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,వేద పండితులు రవిశంకర అవధాని పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 . పల్లె వెలుగు న్యూస్ ఆళ్లగడ్డ గిరిజన గురుకుల పాఠశాలలో సోషల్, గణితం సబ్జెక్టుకు ఉపాధ్యాయులు లేకపోవడం బాధాకరమైన విషయమని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.సోమవారం నంద్యాల జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ గిరిజన గురుకుల బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో సోషల్ గణితం సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులు విలవిలలాడుతున్నారు. ఇంతవరకు ఆ రెండు పాఠ్యాంశాలను మొదలు పెట్టలేదని విద్య బోధన అందించేందుకు ఇంతవరకు ఉపాధ్యాయులు లేకపోవడం దారుణం అన్నారు. పబ్లిక్ పరీక్షలు దగ్గర పడడంతో కనీసం ఒక్క లెసన్ కూడా ప్రారంభం చేయకపోవడం నిజంగా గిరిజన విద్యార్థులకు శాపంగా మారిందన్నారు.

# అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ : 08562 - 246344 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.



కడప చీఫ్ బ్యూరో, నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ ఆధార్ నమోదు కేంద్రాల్లో.. ప్రభుత్వం నిర్ణయించిన మేరకే సర్వీసు చార్జీలను చెల్లించాలని, అదనపు చార్జీలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు.

జిల్లాలో ఆధార్ సేవల నిర్వహణపై సోమవారం జేసీ అదితి సింగ్, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు.. జిల్లాలోని పలు ఆధార్ సేవ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఆధార్ సేవాకేంద్రాల్లో ఆపరేటర్లు సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని ఆధార్ నమోదు కేంద్రాల్లో.. ఆధార్ నమోదు లేక వివరాల అప్ డేట్ కోసం వచ్చే ప్రజలు తమ వెంట సంబందిత ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని వస్తే.. స్కాన్ చేసి వాటిని తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. జిరాక్స్ కాపీలు అవసరం లేదన్నారు. ఆధార్ నమోదు తోపాటు... 5-7 సం౹౹, 15-17 సం?ల వారికి బయోమెట్రిక్ అప్డేషన్ (%వీదీఖ%) సేవలు ఉచితం అన్నారు. ఆధార్ ఆపరేటర్ లు సంబంధిత మిగతా సేవల కోసం.. ప్రభుత్వం నిర్ణయించిన సర్వీసు ఛార్జీలకంటే అదనంగా డబ్బు వసూలు చేస్తే.. కలెక్టరేట్ లోని జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ : 08562 - 246344 కు కాల్ చేయాలన్నారు. అంతే కాకుండా.. ఏసీబీ టోల్ ఫ్రీ నెం: 14400 లేదా జిఎస్ డబ్ల్యు ఎస్ విజిలెన్స్ నెంబర్ : ౦91 9100797268 కుగానీ ఫోన్ చేసిఫిర్యాదు చేయవచ్చున్నారు. లేదా జిస్ డబ్ల్యూ ఎస్ ఇ-మెయిల్ : కు ఫిర్యాదు సందేశాన్ని పంపవచ్చున్నారు. కాగా యూఐడిఏఐ జారీ చేసిన స్టాండర్డ్ సర్టిఫికేట్ ఫార్మాట్ చిరునామా రుజువుగా మాత్ర మేఆమోదిం చబడుతుందని తెలిపారు. ఆధార్ సేవలకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు: 1947 (టోల్ ఫ్రీ నెం.) లేదా %ప్తవశ్రీజూఏబఱఱ‌ఖఱ.ౌఠశీజ.ఱఅ% అన్న మెయిల్ ఐడి ద్వారా కూడా సంప్రదించవచ్చున్నారు.

# అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి





## జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

కడప, చీఫ్ బ్యూరో నవంబర్,11 పల్లె వెలుగు న్యూస్ జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చెరుకూరి శ్రీధర్ తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఇంచార్జి డి ఆర్ ఓ శ్రీనివాసులు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. చెన్నూరు మండల కేంద్రానికి చెందిన బి. గ్రేషమ్మ తన ఇంటి స్థలమును ఇతరులు ఆక్రమించారని న్యాయం చేయాలని అభ్యర్తించారు.

ఎర్రగుంట్ల మండలం కలమల గ్రామానికి చెందిన బి. వెంకట రమణ రెడ్డి సర్వే నెం. 55 లో 8.35 సెంట్ల భూమిని 22 (ఏ) నుండి రద్దు చేయాలని విన్నవించారు.ఒంటిమిట్ట మండలం సాలాబాదు కు చెందిన జి. శ్రీనివాసులు తన కుమార్తె టిసి నందు బలిజ కులమని నమోదు చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఎర్రగుంట్ల మండల తిప్పలూరు కు చెందిన డి. ఓబులమ్మ తన అధీనంలో ఉన్నభూమి రోడ్డు విస్తరణ లో పోయిందని నష్ట పరిహారం చెల్లించాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకే జరిగే జాతను జయప్రదం చేయండి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ ):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న రంగాలను పెట్టుబడిదారులకు కార్పొరేషన్ లాభాలను అర్జించుకోండని తలుపులు తెరవడం వలన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అంధకారమైందని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అంటూ ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే జోనల్ కాన్ఫరెన్సు జయప్రదం చేయడం కోసం ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి ప్రారంభమైన ఈనెల 14వ తేదీ నంద్యాల పట్టణంలోకి రానున్న కళాజాతను జయప్రదం చేయాలని, కళాజాత పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ రమేష్ బాబు,అధ్యక్షులు వి ఆర్ యస్ శుక్ల, సౌత్ సెంట్రల్ రైల్వే సంఘ్ కార్యదర్శి కెవి రంగయ్య, రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి కిరణ్ కుమార్, ఎల్ ఐఎ ఎఫ్ఎస్ఈ జెడ్ యూనీయన్ నాయకులు శ్రీనివాసరెడ్డి సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ వీరితోపాటు ఎల్ఐసి యూనియన్ నాయకులు ఏ భువనేంద్ర, పిసి రామకృష్ణుడు లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నంద్యాల పట్టణానికి రానున్న కళాజాతను జయప్రదం చేయడం కోసం కృషి చేయాలని, కళ జాత ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కార్మికులంతా ఐక్యం కావాలని అన్నారు.




# నవంబరు 14వ తేది నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ (%చీజణ%) 3.0 సర్వేలో భాగంగా నవంబరు 14వ తేది క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని, తద్వారా ముందుగానే క్యాన్సర్ ను గుర్తించి నివారించుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ కు సంబంధించిన "క్యాన్సర్ ను నివారించవచ్చు" పోస్టర్లను జిల్లా కలెక్టర్ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబరు 14వ తేది నుంచి రాష్ట్రంలో మరియు జిల్లాలో నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ 3.0 సర్వే మరియు చిల్డ్రన్ సర్వే కూడా చేయడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ పరీక్షల్లో భాగంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్లను పరీక్షించడం జరుగుతుందని, అందుకు అవసరమైన కిట్స్ జిల్లాకు రావడం జరిగిందని, వాటిని పిహెచ్సీ లకు పంపుతున్నామన్నారు..నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్ 3.0 సర్వే లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎఎన్ఎం, సిహెచ్ఓ, ఆశ అదే అర్బన్ లో ఎఎన్ఎం, ఆశ ఇంటింటికీ వెళ్లి సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా 18సం.లు పై బడిన వారందరినీ పరీక్షించడం జరుగుతుందన్నారు.

ఆర్బిఎస్కె చిల్డ్రన్ స్క్రీనింగ్ (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) ద్వారా 6 నెలల నుంచి 18 సం.ల విద్యార్థుల వరకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన హెల్త్ కార్డ్స్ పంపడం జరిగిందన్నారు.. పిల్లలు అందరూ స్క్రీనింగ్ పాఠశాలకు/అంగన్వాడీ కేంద్రానికి హాజరు అయ్యేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల్లో ఏమైనా సమస్యలు గుర్తిస్తే వారిని డిఐసిలకు (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెంటిన్ సెంటర్లకు) (ఆదోని, జిజిహెచ్ కర్నూలు)లకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఎం హెచ్ఓ డా.ఎల్.భాస్కర్, ఆర్బిఎస్కె కోఆర్డినేటర్ హేమలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉర్దూ పత్రిక చీఫ్ ఎడిటర్ ఈషా భాష కు అరుదైన గౌరవం

## - మీడియా లైఫ్ అచీవ్ మెంట్ అవార్డు

ఆదోని,నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఉర్దూ అకాడమీ లైఫ్ ఆచీవ్ మెంట్ అవార్డు ఆదోని పట్టణానికి చెందిన బాజ్మే అదల్ చీఫ్ ఎడిటర్ ఈషా భాష కు లభించింది.సోమవారం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో రాష్ట్ర ప్రభుత్వం అవార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టింది.ముఖ్య అతిథులుగా మైనారిటీ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్,మాజీ శాసనమండలి చైర్మన్,ప్రస్తుత మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,మదన పల్లి ఎమ్మెల్యే షాజహాన్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నాసీర్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసులు హాజరైయ్యారు.

.అనంతరం ఐపీఎస్ అధికారిని మైనారిటీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ షిరీన్, ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మస్తాన్ వలి,

చేతుల మీదుగా ఈషా భాష అవార్డు ను అందుకున్నారు.

ఈసా బాష కు లైఫ్ టైం అచివ్మెంట్ అవార్డు రావడం పై ఏపీ ఉర్దూ న్యూస్ పేపర్ ఎడిటర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీముల్ల ఖాన్ హర్షం వ్యక్తం చేశారు

ఆదోని నియోజకవర్గంలోనే మీడియా లైఫ్ అచీవ్ మెంట్ అవార్డు దక్కడం తొలిసారి కావడంతో పలువురు అభినందనలు తెలిపారు

మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దేశ మొట్ట మొదటి జాతీయ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి నీ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ వెల్ఫేర్ అవార్డు గా జరపడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేసారు. అడుగుజాడల్లో మైనారిటీ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. విద్య అందరి హక్కు అంటూ 14 ఏళ్ల పాటు విద్యమంత్రిగా పనిచేసారన్నారు. ఆర్థిక,రాజకీయ అభివృద్ధికి మేదావులు దృష్టి సారించి ముస్లిం లను మేల్కొల్పాలన్నారు.మైనారిటీ లు దేశ స్వాతంత్ర్యం లో కీలక పాత్ర పోషించారని,మౌలానా అబుల్ అజాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా 35 ఏళ్లు గా ఉన్నారన్నారు.వైసిపి హయంలో కేంద్రం నుండి వచ్చిన నిధులను కాజేసిందన్నారు.టీడీపీ జాతీయ అధ్యక్షుడు ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీ లను గుర్తించి జయంతి వేడుకలు జరపడం శుభపరిణామం అన్నారు.మీడియా రంగంలో ఎనలేని కృషిచేస్తూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు

.కార్యక్రమంలో బజ్మే అదల్ సబ్ ఎడిటర్ గౌసూల్ వరా మహమ్మద్ మజార్,గౌస్ నిజామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా హక్కుల సభను జయప్రదం చెయ్యండి

## -సిపిఐ (యం యల్ ) బరేషన్ పార్టీ
## -జిల్లా నాయకుడు గాలి రవిరాజ్

నందికొట్కూరు. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ ):నందికొట్కూరు పట్టణంలో సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఐసా జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి.రంగస్వామి ఆధ్వర్యంలో ప్రజా హక్కుల సభ పోస్టర్లను విడుదల చేశారు అనంతరం జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 04న విజయవాడ జింఖానా గ్రౌండ్ నందు జరిగే సభకు పెద్దఎత్తున తరలి రావాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాష్ట్రం లో సూపర్ సిక్స్ పథకాలే కాదు ప్రజలు కోరే ప్రజా సిక్స్ పథకాలను సాధించుకోవాలని వారు అన్నారు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఆరు ప్రధాన జనాకర్షణ పథకాలను అమలు చేయడంలో విఫలమైయ్యారని వారన్నారు రాష్ట్రం లో అభివృద్ధి మౌలిక వసతులు ఊఫాది అవకాశాలు పెరుగుతాయని నమ్మకం తో కూటమి ప్రభుత్వానికి ఓటు వేస్తె కార్పొరేట్ లకు నమ్మిన బంటుగా తయారై ఆంధ్ర సి ఇ ఓ గా పేరు తెచ్చుకున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం మరోసారి తన మోసకారి



నైజాన్ని బయపెట్టారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో సాగర్, వెంకటరమణ,అరుణ,చిన్న స్వాములు,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివ నామ స్మరణం తో మార్మోగిన శ్రీ భోగేశ్వర ఆలాయం.



బేతంచెర్ల నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల మండలం లోని ఎంబాయి గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రమైన,శ్రీ అంబ పార్వతీ దేవి సమేత శ్రీ భోగ లింగేశ్వరస్వామి దేవాలయం నందు కార్తీక మాసము రెండవ సోమవారంనాడు ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ అంబ పార్వతీ దేవిని , శ్రీ భోగేశ్వర స్వామి వార్లను భక్తి శ్రద్దలతో పూజలు చేశారు.ఆలయ అర్చకులు చంద్ర శేఖర శర్మ శివునికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, బిల్వార్చన,కుంకుమార్చన మహా మంగళ హారతికార్యక్రమాలు నిర్వహించారు. శివ నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అధిక సంఖ్యలో చుట్టు ప్రక్క గ్రామాలనుండి మహిళలుతరలి వచ్చి శివపార్వతులను పూజించి ఆనందోత్సహములతో, భక్తితో కార్తీక దీపాలు వెలిగించారు. శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం కార్తీక శోభను సంతరించుకుంది.

## కామేశ్వరి అమ్మవారికి బంగారు కాసుల హారం విరాళం



మహానంది నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారికి భక్తులు 17.5 గ్రాముల బంగారు కాసుల హారం భక్తితో విరాళంగా అందజేశారు.సోమవారం

కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామ వాస్తవ్యులు చంద్రకళాధర్ రెడ్డి వారి కుమారుడు లోకేష్ రెడ్డి,మాధవి దంపతులు రూ.లక్ష 35వేలు విలువైన బంగారు కాసుల హారం ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డికి విరాళంగా అందజేశారు.దాతలను అభినందించి,స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టీడీపీ నాయకురాలు సహాయం

మహానంది నవంబర్ 11పల్లె వెలుగు న్యూస్ మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొత్తకోట్టాలలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి నష్టపోయిన బాధితులకు టిడిపి నేత గంగవరపు కొండారెడ్డి జ్ఞాపకార్థంగా,టీడీపీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.సోమవారం బాధితులకు ఆర్థిక సహాయంగా రూ.5 వేలు నగదు,రెండు బియ్యం బస్తాలు,నిత్యవసర సరుకులు,చీరలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అధైర్య పడవద్దని బాధితులకు భరోసా ఇచ్చారు.నూతన గృహ నిర్మాణంపై అధికారులతో మాట్లాడి తగు ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గంగవరపు శ్రీనివాస్ రెడ్డి,పి.మధు,వాహీద్,మాజీ సర్పంచ్ నరసింహుడు,వెంకటసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.



## విచ్చల విడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్న పాఠశాలలో గుర్తింపు రద్దు చేయాలి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నంద్యాల జిల్లా డీఆర్ఓ రామునాయక్ కి ఈ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు , ఆలిండియా యూత్ లీగ్ (ఏఐవైఎల్) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , గిరిజన విద్యార్థి సమాఖ్య (జీవీఎస్) రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్రనాయక్ , ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర నేత పాపసాని వేణుమాధవ రెడ్డి తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1994లో జీవో నెంబర్ 1లో ఒకసారి, 2008 లో జీవో నెంబర్ 90, 91, 92లలో మరోసారి ప్రైవేటు విద్యాసంస్థలు పాటించాల్సిన నియమ నిబంధనలు పేర్కొంది. ఈ జీవోలలో ఫీజుల నియంత్రణపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. 1994 జీవో నెంబర్ 1 ప్రకారం ఫీజులను నిర్ణయించడానికి పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు ఇద్దరు, విద్యార్థి సంఘాలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. పాఠశాల యాజమాన్యాలు వసూలు చేసిన ఫీజుల్లో 5 శాతానికి మించి తీసుకోవడానికి వీల్లేదు. వసూలు చేసిన ఫీజులో 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా ఇవ్వాలి. 15% వరకు పాఠశాల నిర్వహణ విద్యుత్, అద్దె ఖర్చులు, 15% స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి. 15% ఫీజులు స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్య నిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది. 2008 జీవో నెంబర్ 90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. స్థానిక పాఠశాలలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితులు చూసి ఎంత ఫీజు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఒక ప్రకటన విడుదల చేయాలి. ఈ ఉత్తర్వులను విధిగా అమలు చేయాలి. జీవో 42 ప్రకారం ఫీజును పెంచాలంటే జిల్లా ఫీజు రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. ఎలాంటి అనుమతి లేకుండా ప్రతి సంవత్సరం 20 నుండి 30 శాతం ఫీజును పెంచడానికి వీలు లేదు. జీవో 91 నెంబర్ ప్రకారం దరఖాస్తులకు 100 రూపాయలు, అడ్మిషన్ ఫీజు 200/ రూపాయలు మాత్రమే తీసుకోవాలి. అదే పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామాగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలను పెట్టరాదు. పాఠశాలలో విక్రయ కేంద్రాలు తెరవకూడదు.



తోక పేర్లతో ఫీజులు దోపిడీ


ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల చదవడానికి విద్యార్థులు ఆకర్షించే విధంగా, తల్లిదండ్రులను మభ్యపెట్టడానికి వివిధ రకాల పేర్లు జోడిస్తున్నారు. సెక్షన్ 8 (1) ప్రకారం విద్యా సంస్థల పేర్లకు ఈ టెక్నో, లెర్నింగ్, గ్లోబల్, స్మార్ట్, ఐఐటీ, నీట్, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, వంటి పదాలను చేర్చకూడదు. ఇలా వివిధ రకాల విద్యాసంస్థల తోక పేర్లతో పాఠశాలలు అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారు. ఈ పేర్లతో భారీ హోర్డింగులు , బోర్డులతో, బ్యానర్లతో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. 2008 లో జీవో నెంబర్ 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 7 చదరపు మీటర్ల విస్తీర్ణంలో కూడా మైదానం ఉండాలి. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక సామాగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్, విద్యా సంస్థల్లో అగ్నిమాపక పూర్తిస్థాయిలో సామాగ్రిని పెట్టడం లేదు.విద్యా హక్కు చట్టం అమలుకు..

2009 విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. ప్రతి కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు కేటాయించి ఉచిత విద్యను అందించాలి. కానీ ఏ విద్యాసంస్థలు కూడా ఉచిత విద్య అందించిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో నర్సరీ నుండే వేల రూపాయలు మొదలుకొని పదో తరగతి విద్యార్థులు లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారంటే ఆదాయం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.అందువలన తమరు మా విజ్ఞప్తి మేరకు రేకుల షెడ్లలో , ప్రమాణాలు లేని – కనీస సౌకర్యాలు , ప్లే గ్రౌండ్ లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని కోరారు.

## వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మను తొలగించి వాల్మీకి బోయల ఆత్మగౌరాన్ని కాపాడండి.

### గుజ్జుల గౌరీశ్వర నాయుడు.
### నియోజవర్గ వాల్మీక బోయ సంఘ అధ్యక్షులు.

నందికొట్కూరు నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ ఏపీ కూటమి ప్రభుత్వం ఏపీ వాల్మీక కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ను తొలగించి ఆమె స్థానంలో వాల్మీకి బోయ కులంలో జాతికి అంకితభావంతో పనిచేసే వ్యక్తిని నియమించాలని ఏపీ వాల్మీకి బోయ నియోజవర్గ సంఘ అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు ఆదేశాల మేరకు నూతనంగా ఏపీ వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన కప్పట్రాల బొజ్జమ్మను పదవి నుంచి తప్పించి బోయ వాల్మీకులు ఆత్మగౌరాన్ని కాపాడాలని తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం నియోజవర్గ అధ్యక్షులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ ఏపీ వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్గా నియమితులైన కప్పట్రాళ్ల బుజ్జమ్మ తాను వాల్మీకి బోయ ను కాదని మేము దొరల కులస్తులమని ప్రసార మాధ్యమాల ద్వారా ఆయన స్వయంగా వెల్లడించారని తెలియజేశారు. వాల్మీకి బోయ కులానికి కార్పొరేషన్ చైర్మన్ గా ఆమెకు అర్హత లేదని, ఈ విషయంపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ఆమెను ఆ పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాల్మీకి బోయల ఆత్మగౌరవం నిలబడాలి అంటే వాల్మీకి బోయ కులంలో జాతి గౌరవం కోసం సేవలందించిన వ్యక్తులను ఆ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తలారి బోయ లక్ష్మి నాయుడు, బోయ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిజంలో సేవలకు పాత్రికేయునికి సన్మానం.



వెలుగోడు నవంబర్ 11 పల్లె వెలుగు న్యూస్ జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా జర్నలిజంలో అనతి కాలంలోనే విశేష సేవలందించిన మా భూమి,ఉఖ్వాబ్ స్టాఫ్ రిపోర్టర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ను సోమవారం నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాల్ జరిగిన కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిఎన్.ఎం.డి.ఫిరోజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సయ్యద సబీహా పర్వీన్ శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో పాత్రికేయులు కీలక పాత్ర వహిస్తారని సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా వారి వార్తలు ఉంటాయని అన్నారు. అక్షరం ఆయుధం లాంటిదని అంధకారంలో ఉన్న అజ్ఞానులను సైతం వెలుగు వైపు నడిపేలా చేస్తుందని, చిమ్మ చీకట్లు కమ్మిన ఈ సమాజన్ని తట్టి మరీ కాంతిని ప్రసరింప చేస్తుందని అన్నారు. అనంతరం పాత్రికేయుడు ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ పత్రికా రంగంలో నేనందించిన సేవలను గుర్తించి సన్మానించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారిణి సయ్యదా సబిహా పర్వీన్ మరియు సహచర పాత్రికేయ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సన్మాన గ్రహీత ముస్తాక్ అహ్మద్ ను పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.

## గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ఆత్మకూరు నవంబర్11 పల్లె వెలుగు న్యూస్ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న గా ఓ కూలి గుండెపోటుతో మృతి చెందాడు వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండలం పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన తమ్మినేని. గోపాల్ రెడ్డి( 65,) అనే ఉపాధి కూలీ వెళ్లాడు గోపాల్ రెడ్డి ఉపాధి హామీ పనులకు వెళ్ళాడు, అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడు, తోటి కూలీలు హాస్పిటల్ తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా అప్పటికే ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఆయన కుటుంబాన్ని ఎలాగైనా సరే ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు అన్నారు.



## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన నేషనల్ ఎడ్యుకేషన్ డే




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ “దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన నవంబర్ 11వతేదీని జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నాము.దీనిని 'రాష్ట్రీయ శిక్షా దివస్' అని కూడా పిలుస్తారు.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖా మంత్రిగా ఆజాద్ పనిచేశారు .1947 నుండి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించాడు.మన దేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా కూడా ఆయన విశేష సేవలందించారు.విద్య,

జాతీయాభివృద్ధికి ,సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను ఆయన పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటున్నాము.14సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలకు ఉచితంగా చదువు చెప్పించాలని, ప్రాథమిక విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్ గా డా.సీతారామయ్య మరియు డా.శ్రీరాములు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

కర్నూలు .పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.....కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్ గా యూరాలజీ ప్రొఫెసర్ మరియు హెచ్ ఓ డి, డా.కె.సీతా రామయ్య మరియు జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా.డి.శ్రీరాములు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.

ఆసుపత్రిలో పాలన సౌలభ్యం కొరకు ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్ లను నియమించినట్లు తెలిపారు.

డా.సీతారామయ్య మరియు డా.శ్రీరాములు డిప్యూటీ సూపరిండెంట్ లుగా నియమించినందుకు ఆసుపత్రి సూపరిండెంట్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్ లు, డా.కె.సీతా రామయ్య, డా.డి.శ్రీరాములు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## నందాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

### -వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11 .పల్లె వెలుగు న్యూస్ స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం జాతీయ విద్యా దినోత్సవం ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ ల సహకారం తో నిర్వహించారు.అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో”మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం–సందేశం” అన్న అంశంపై గత శని వారం నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విజేతలకు మౌలానా ఆజాద్ మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, , రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించారని, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమమైన విద్యార్థులను తీర్చిదిద్ది భారత దేశ అభివృద్ధికి దోహదం చేసే విధంగా విద్యా విధానం ఉండాలని ఆకాంక్షించారు.

విజేతల వివరాలు:

తెలుగులో శ్రావణి, షబీర, ఆశ్రిత , ఆంగ్లంలో తేజ వర్షిని, దీక్షిత, నాసియా లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, తెలుగులో శ్రావణి ,లక్ష్మీ నందు ఆంగ్లంలో జోస్విని, రాగ చైత్ర స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు. మొత్తం పది బహుమతులు బాలికలే అందుకోవడం విశేషం.

